క్లుప్తంగా

హనుమాన్ విగ్రహం లభ్యం


లభ్యమైన విగ్రహం

తిర్యాణి: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని కన్నెపెల్లి శివారులోని వాగులోకి కొట్టుకువచ్చిన హనుమాన్ విగ్రహం బాలుడికి లభించింది. వివరాలు ఇలా ఉన్నాయి.. కన్నెపెల్లికి చెందిన స్వాతిక్ అనే బాలుడు పత్తి చేనులో పక్కనే ఉన్న వాగు పరిసర ప్రాంతాల్లో ఆడుకుంటున్నాడు. అక్కడ రంగులతో కూడిన రాయి కనిపించగా వెళ్లి చూసే సరికి హనుమాన్ విగ్రహం ఉందని గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఈ విషయం ప్రజలకు తెలియడంతో పెద్ద ఎత్తున విగ్రహం వద్దకు చేరుకుని పూజలు చేశారు. ఈ విగ్రహాన్ని గ్రామంలో ప్రతిష్ఠిస్తామని గ్రామస్తులు తెలిపారు.

జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



పోస్ట్‌బాక్స్‌లో ఉత్తరాలు వేస్తున్న జర్నలిస్టులు

ఆసిఫాబాద్‌రూరల్: జర్నలిస్టులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్‌కు గురువారం పోస్టుకార్డు ద్వారా విన్నవించారు. ఈ కార్డులను పోస్ట్‌బాక్స్‌లో వేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, జర్నలిస్టు బంధు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘ ఉపాధ్యక్షుడు కృష్ణరాజు, కోశాధికారి సతీశ్, ప్రకాశ్‌గౌడ్, జర్నలిస్టులు వారణసీ శ్రీనివాస్, "సురేష్, మిలిన్ కుమార్, రమేశ్ రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న ఎస్సై రమణ్‌కుమార్

కాగజ్‌నగర్‌టౌన్: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఈజ్‌గాం ఎస్సై రమణ్‌కుమార్ అన్నారు. కాగజ్‌నగర్ మండలం గన్నారంలోని టీటీడబ్ల్యూఆర్ఎస్ హాస్టల్ విద్యార్థులకు సైబర్ నేరాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సీఈఐఆర్ పోర్టల్, సైబర్ క్రైం, బ్యాంక్, ఆన్‌లైన్, ఓటీపీ, ఈ–కామర్స్ మోసాలు, డయల్ 1930, 100, షీ టీమ్, కెరీర్ మార్గదర్శకాలు, విద్య, క్రీడలు తదితర అంశాల గురించి వివరించారు. ఏఎస్సై హీరామన్, హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుల్ పోచన్న నాయక్, హోంగార్డ్ ఆనంద్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ


తనిఖీ చేస్తున్న ఎస్సై భూమేష్

రెబ్బెన: మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో గురువారం రెబ్బెన ఎస్సై భూమేష్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. జాతీయ రహదారికి ఇరువైపులా వచ్చే వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహన ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ప్రజలు అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో అపరిచితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

జీవో 22 ప్రకారం వేతనాలు చెల్లించాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఓదెలు

రెబ్బెన: సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీవో 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల ఓదెలు అన్నారు. కొత్తగూడెంలో ఈనెల 29, 30 తేదీల్లో జరిగే సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం ఆరో రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను గురువారం గోలేటి లోని సీఐటీయూ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్మికులు చిన్నుబాయి, శారద, విజయలక్ష్మి, సాలమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


ఎల్లూర్‌లో నీట మునిగిన పత్తి చేలు


తిర్యాణిలో నీట మునిగిన పంట చేను


ఉప్పొంగి ప్రవహిస్తున్న గుండె వాగు

నీట మునిగిన పంటలు

- పత్తి చేన్లలోకి వరద నీరు
- వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు


ఒడ్డుగూడ సమీపంలో నీట మునిగిన పత్తి చేను

పెంచికల్‌పేట్/తిర్యాణి/దహెగాం/ఆసిఫాబాద్: కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు పొంగి రోడ్లపై వరద నీరు చేరుతోంది. రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. కొన్నిచోట్ల రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. వరదనీరు పంటలకు చేరి మునిగాయి. పెంచికల్‌పేట్ పెద్దవాగు వద్ద అప్రోచ్ రోడ్డును జెడ్పీవైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, దహెగాం జెడ్పీటీసీ రామారావు గురువారం పరిశీలించారు. అప్రోచ్ నుంచి భారీ వాహనాలు వెళ్లకుండా అధికారులు చర్యలు చేపట్టారు. తహసీల్దార్ సరిత, ఎంపీడీవో గంగాసింగ్, పెంచికల్‌పేట్, దహెగాం ఎస్సైలు కొమురయ్య, సనత్‌రెడ్డిలు వాహనదారులకు పలు సూచనలు చేశారు. తుంపెల్లి వాగు ఉధృతిగా ప్రవహించడంతో చిర్రకుంట, వావుదాం, సమేలాతోపాటు 15 గ్రామాలు రాకపోకలు నిలిచిపోయాయి. ఆడ ప్రాజెక్టు 8 గేట్లు ఎత్తడంతో గుండివాసులు 20 కి.మీ తిరిగి జిల్లాకు వచ్చారు. అప్పపల్లి ఒర్రె ఉప్పొంగి ప్రవహించడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు.

కౌటాల: కౌటాల– కాగజ్‌నగర్ ప్రధాన రహదారిలోని పారిగాం వాగు గురువారం రాత్రి నుంచి వరదనీటితో పరవళ్లు తొక్కుతోంది. శుక్రవారం మళ్లీ కౌటాల– సిర్పూర్(టి)కి రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉంది. ప్రజలు చేపల వేట వెళ్లవద్దని కౌటాల తహసీల్దార్ సాయన్న తెలిపారు.

కెరమెరి: మండలంలోని సాంగ్వి కల్వర్టులతోపాటు ఇటీవల దెబ్బతిన్న రోడ్లను జెడ్పీ సీఈవో రత్నమాల గురువారం పరిశీంచారు. ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఎంపీడీవో మహేందర్, ఎంపీవో సుదర్శన్, సెక్రటరీ సతీశ్‌కుమార్ ఉన్నారు.

వరద పోయింది.. బురద మిగిలింది

కౌటాల: భారీ వర్షాలకు వీర్ధండి, తాటిపల్లి గ్రామాల్లోని చేనులు మూడు రోజుల పాటు నీటమునిగి ఉన్నాయి. వరదనీరు వెళ్లిపోవడంతో చేనుల్లో బురద మిగిలిందని రైతులు వాపోతున్నారు.


వరద నీటిలో చౌక శ్మశానవాటిక


సాంగ్వి కల్వర్టును పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో


వీర్ధండి వద్ద బురదలో పత్తి మొక్కలు

వంతెనల పరిశీలన


సిర్పూర్(టి): పరిశీలిస్తున్న కలెక్టర్ హేమంత్ బోర్కడే


ప్రాణహిత నది వద్ద అంతర్రాష్ట్ర వంతెనను పరిశీలిస్తున్న ఎస్పీ సురేష్ కుమార్

సిర్పూర్(టి): మండలంలోని వెంకట్రావుపేట్ వద్ద గల పెన్‌గంగ నది పై ఉన్న వంతెన, పారిగాం వంతెనను కలెక్టర్ హేమంత్ బోర్కడే గురువారం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోడ్సా వంతెనను ఎస్పీ సురేష్‌కుమార్ పరిశీలించారు. వరదనీటిపై పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. డీఎస్పీ కరుణాకర్, తహసీల్దార్ రియాజ్ అలీ, ఎస్సై రమేశ్, అధికారులున్నారు.

అందరూ అప్రమత్తంగా ఉండాలి

చింతలమానెపల్లి: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలతో పాటు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ కె సురేష్ కుమార్ అన్నారు. మండలంలోని గూడెం వద్ద ప్రాణహిత నది పై అంతరాష్ట్ర వంతెన, బాబాసాగర్‌లోని వాగు, దిందా వాగులను గురువారం ఆయన పరిశీలించారు. వరద ఉధృతంగా ఉన్న సమయాల్లో వాగులు దాటవద్దని తెలిపారు. వ్యవసాయదారులు, మత్స్యకారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డీఎస్పీ కరుణకార్, సీఐ సాధిక్ పాషా, ఎస్సై వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

సురక్షిత ప్రాంతానికి తరలించాలి


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వేణు

రెబ్బెన(ఆసిఫాబాద్): పెద్దవాగు వరద ప్రభావిత గ్రామమైన రెబ్బెన మండలం పాత మద్వాయిగూడ ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతానికి తరలించాలని అదనపు కలెక్టర్ వేణు సూచించారు. గురువారం పాత మాద్వాయిగూడ గ్రామాన్ని సందర్శించారు. కుమురంభీం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో పెద్ద వాగులో వరద పెరిగి ఉధృతంగా ప్రవహిస్తోందన్నారు. పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాత మాద్వాయిగూడలో నివాసం ఉండే 25 కుటుంబాలకు పెద్దవాగు వరదతో ప్రమాదం లేకుండా ముందస్తు చర్యలు చేపడుతామన్నారు. అధికారులు ఏర్పాటు చేసే సురక్షిత ప్రాంతానికి తరలివెళ్లాలని సూచించారు. డీఎస్పీ శ్రీనివాస్, సీఐ నరేందర్, ఎంపీపీ సౌందర్య, తహసీల్దార్ మల్లికార్జున్, ఎస్సై భూమేశ్, ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ పార్వతి, పంచాయతీ కార్యదర్శి నరేష్, నాయకులు ఆనంద్, విలాస్ పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం చూపాలి

మండల కేంద్రంలోని అటవీ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీటి ప్రవాహానికి ఎన్టీఆర్ కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జెడ్పీటీసీ సంతోష్ కోరారు. ఈ విషయాన్ని అడిషనల్ కలెక్టర్ వేణు దృష్టికి తీసుకురాగా గురువారం ఆయన కాలనీని పరిశీలించారు. అనంతరం గురుకుల రెసిడెన్సీ పాఠశాలను సందర్శించారు. ఈసమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. తహసీల్దార్ మల్లికార్జున్, ఎంపీడీవో శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జ్యోతి, సర్పంచ్ అహల్యాదేవి, ఎంపీటీసీ మధునయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై స్పందించాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి


సమావేశంలో మాట్లాడుతున్న కోవ లక్ష్మి

ఆసిఫాబాద్‌రూరల్: ప్రజా సమస్యలపై స్పందించకుంటే అధికారులపై కఠిన చర్యలు తప్పవని జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మల్లికార్జున్ అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోవ లక్ష్మి మాట్లాడుతూ ప్రతీ మూడు నెలలకోసారి నిర్వహించే సమావేశంలో ప్రతి శాఖ అధికారి హాజరయ్యేలా చూడాలన్నారు. మండల అధికారులు అందుబాటులో ఉంటేనే ఆ సమస్యపై చర్చించి పరిష్కరించవచ్చని అన్నారు. వర్షాకాలంలో తుంపెల్లి, మానిక్‌గూడ, అప్పపల్లి రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయని, గుడెంఘాట్ వంతెన చిన్నపాటి వర్షానికి మునిగిపోయి రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు అవుతున్నారని అన్నారు. వెంటనే పరిష్కరించాలని ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమస్యలను అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. బూర్గుడ పంచాయతీలో డీపీని పంపిణీ చేయలేదని, చిలాంటిగూడ జీపీ భవనం శిథిలావస్థలో ఉందని, పాఠశాలలో మన ఊరు–మన బడి పనులు పూర్తి కాలేదని, టీచర్ల కొరత ఉందని సర్పంచులు సభాదృష్టికి తెచ్చారు. అప్పపల్లిలో నూతన కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో భగీరథ నీరు రావడం లేదని సభా దృష్టికి తీసుకువచ్చారు. జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్, తహసీల్దార్ పోచ్చయ్య, ఎంపీడీవో శశికళ, మార్కెట్ చైర్మన్ మల్లేశ్, ఎంపీటీసీ, శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పాటుపడుదాం


మాట్లాడుతున్న ఎంపీపీ పెందోర్ మోతిరాం

కెరమెరి: అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి పాడుపడుదామని ఎంపీపీ పెందోర్ మోతిరాం, జెడ్పీటీసీ దుర్పత బాయి, వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పల్లెల్లో కోతులు బెడద తీవ్రంగా ఉందన్నారు. కోతులు పట్టుకునేవారికి ఒక్కో కోతికి రూ.వెయ్యి చెల్లించాల్సి ఉంటుందని ఎఫ్ఆర్వో మజారొద్దీన్ అన్నారు. నిర్మల్ పునరావాస కేంద్రాల్లో వాటిని తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తారన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు మాట్లాడారు. కొత్తగా అటవీహక్కు పత్రాలు పొందిన రైతులు రైతుబీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఏవో గోపికాంత్ సూచించారు. గిరివికాస్ పథకం కింద 30 బోర్లు మంజూరయ్యాయని సబ్ ఇంజినీర్ తెలిపారు. విద్యుత్ స్తంభాలు మంజూరైనట్లు తెలిపారు. హరితహారంలో భాగంగా మండలానికి 3 లక్షల మొక్కలు నాటాలని టార్గెట్ ఉందని ఈజీఎస్ ఏపీవో మల్లయ్య తెలిపారు. పండ్ల మొక్కల కోసం రైతులు దరఖాస్తులు చేయాలన్నారు. గ్రామాల్లో డయేరియా వ్యాపిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి వైద్యాధికారి వినోద్‌కుమార్ తెలిపారు. అనార్‌పల్లి పాఠశాల విద్యార్థికి కళ్లకలక వ్యాధి సోకిందని మూడురోజులు ఐసోలేషన్‌లో ఉండాలన్నారు. మండలంలో మొత్తం 10 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు కాగా 7 ప్రారంభం అయ్యాయని మిగిలినవి త్వరలో ప్రారంభించాలని పీఆర్ఏఈ స్టీవెన్ చెప్పారు. ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఒకే ప్రాంగణంలో ఉండడంతో ఇబ్బందవుతుందని, ఒక పాఠశాలను వేరే చోటషిఫ్ట్ చేయాలని ఎంఎస్‌వో ఆడే ప్రకాశ్ కోరారు. కలెక్టర్ ద్వారా లెటర్ తీసుకువస్తే స్థలం చూపిస్తామని వైస్ ఎంపీపీ కలాం అన్నారు. కెరమెరి, అనార్‌పల్లిలో స్తంభాలు లేక ఇబ్బంది అవుతుందని ఎంపీటీసీ ఇష్తేకార్, అనార్‌పల్లి సర్పంచ్ శేషరావు అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో పేదల వద్ద నుంచి ధ్రువీకరణ పత్రాలకు రూ.50 నుంచి రూ.300 తీసుకుంటున్నారని ఎంపీటీసీ ఆరోపించారు. ఏజెన్సీలో గిరిజనేతరులకు రైతుబంధు ఇవ్వాలని సమావేశంలో తీర్మానించారు. ఎంపీడీవో మహేందర్, ఎంపీవో సుదర్శన్, ఐకేపీ ఏపీవో జగదీశ్వర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విశ్వేశ్వరారవు, ఐటీడీఏ ఏఈ నజీమోద్దిన్, పశువైద్య సహాయ అధికారి సోనియా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కోతకు గురైన రోడ్లు


పరంధోళి, ఉమ్రి గ్రామాల మధ్య కోతకు గురైన రోడ్డు

కెరమెరి: భారీ వర్షాలకు రోడ్లు అధ్వానంగా మారాయి. మండలంలోని పరంధోళి, ఉమ్రి గ్రామాల మధ్య ఉన్న రోడ్డు గురువారం కోతకు గురైంది. రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. దేవాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో గుంత ఏర్పడి కోతకు గురైంది.

ప్రేమను పంచి..



పెంచికల్‌పేట్: కోతి పిల్లిపిల్లతో చేస్తున్న స్నేహం చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. గత వారం రోజులుగా మండల కేంద్రంలో కోతి పిల్లిని ఎత్తుకుని తిరుగుతుంది. జాతిమరచి కోతి, పిల్లి తిరుగుతూ కనిపిస్తోంది.

ఘనంగా పీరీల ఊరేగింపు


పీరీలను ఊరేగిస్తున్న భక్తులు


దహెగాంలో పీరీల ఊరేగింపు

కాగజ్‌నగర్‌టౌన్: మండలంలోని బారేగూడ గ్రామంలో గురువారం పీరీలను ఘనంగా ఊరేగించారు. హస్సన్ హుస్సేన్ ఆషర్ ఖానాలో పీరీలను డప్పు వాయిద్యాలతో ఆటాపాటలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులు మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం పెద్ద సరిగాత్తు మజ్మ ఉంటుందని, భక్తులు తరలిరావాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో దేవర వినోద్, మల్లేశ్, సాజన్, నందయ్య, మెంగజి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

దహెగాం: మండల కేంద్రంతోపాటు హత్తిని, రాళ్లగూడ గ్రామాల్లో గురువారం పీరీలను ఊరేగించారు. మొహర్రం సందర్భంగా పీరీల బంగ్లా వద్ద నృత్యాలు చేశారు. శనివారం మొహర్రం పండుగ నిర్వహించనున్నారు. గ్రామ వీధుల గుండా పీరీలను ఊరేగించారు. భక్తులు మొక్కులు చెల్లించారు.

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లా కేందలోని బజార్‌వాడిలో జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు గురువారం పీరీలను దర్శించుకున్నారు. మోతుగూడ, బూర్గుడ, అప్పపల్లితో పాటు అన్ని గ్రామల్లో పీరీల ఊరేగింపు కొనసాగింది.

వంతెనను శాశ్వత ప్రాతిపదికన నిర్మించాలి


తుంపెల్లి వాగును పరిశీలిస్తున్న అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్: మండలంలోని తుంపెల్లి వంతెన నిర్మాణం శాశ్వత ప్రాతిపదికన నిర్మించాలని ఎంపీపీ మల్లికార్జున్ అన్నారు. గురువారం వర్షాలకు కొట్టుకుపోయిన మట్టిని మళ్లీ వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వంతెన దాటి 15 గ్రామాలు ఉన్నాయన్నారు. చిన్నపాటి వర్షానికి వంతెన పై నుంచి నీరు ప్రవహించడంతో రాకపోకలు బంద్ కావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. బ్రిడ్జి లెవల్ ఎక్కువ పెంచి నిర్మాణం చేయాలన్నారు. అధికారులు భగవాన్, కిరణ్, రామ్మోహన్‌రావు, నాయకులు తదితరులు ఉన్నారు.

అందవెల్లి వాగు పరిశీలన

కాగజ్‌నగర్‌టౌన్: మండలంలోని అందవెల్లి పెద్ద వాగును తహసీల్దార్ మునవ్వర్ షరీఫ్, ఇన్‌చార్జి ఎంపీడీవో గౌరిశంకర్, ఆర్ఐ ఖాలిక్‌తో కలిసి గురువారం సందర్శించారు. తహసీల్దార్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెద్దవాగులో వరద నీటి ప్రవాహం పెరగడంతో రాకపోకలు నిషేధించినట్లు ప్రకటించారు. ఎవరూ వాగులు దాటవద్దని సూచించారు.

సంక్షిప్త వార్తలు

'బీజేపీ పోరాట ఫలితమే రోడ్డు పనులు'

కాగజ్‌నగర్‌టౌన్: బీజేపీ పోరాట ఫలితమే పట్టణంలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోలెం వెంకటేశం అన్నారు. పట్టణంలో రోడ్డు పనులను నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతల్లో పార్టీ ఆధ్వర్యంలో వరి నాట్లు వేసి నిరసన తెలిపితే రోడ్డు పనులు చేపట్టారని తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడంలో మున్సిపల్ చైర్మన్, అధికారులు విఫలమయ్యారని అన్నారు.

పద్మశాలి సేవా సంఘం సలహాదారుగా వెంకన్న

ఆసిఫాబాద్‌రూరల్: పద్మశాలి సేవా సంఘం జిల్లా ముఖ్య సలహాదారుగా కోట వెంకన్నను ఏకగ్రీవంగా ఎనున్నకున్నట్లు జిల్లా అధ్యక్షుడు చెన్నూరి అశోక్ ఓ ప్రకటనలో తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానని వెంకన్న తెలిపారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

పెంచికల్‌పేట్: అర్హులందరూ రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని కొండపల్లి ఏఈవో శ్రీవిద్య అన్నారు. పంచాయతీ కార్యాలయంలో గురువారం రైతుల నుంచ దరఖాస్తులు స్వీకరించారు. ఏఈవో మాట్లాడుతూ జూన్ 18 వరకు పట్టాలు పొందిన రైతులు నామిని వివరాలతో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. పోడు పట్టాలను పొందిన రైతులు దరఖాస్తులను అందజేయాలన్నారు.

బెజ్జూర్: రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఈవో రవితేజ అన్నారు. మండలంలోని బారేగూడ పంచాయతీ కార్యాలయంలో కొత్త పట్టా పాస్‌బుక్ వచ్చిన రైతులు (పోడు పట్టదారుల) నుంచి కూడా రైతుబీమా కోసం దరఖాస్తులను గురువారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ ఆగస్టు 5వ తేదీ వరకు గడువు ఉందని, అర్హులందరూ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

ఎల్‌వోసీ అందజేత

రెబ్బెన: మండల కేంద్రానికి చెందిన అరికిల్ల మూర్తి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని జెడ్పీటీసీ సంతోష్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 2.5లక్షల ఎల్‌వోసీ పత్రం మంజూరు చేయించారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు గురువారం బాధితుడి కుటుంబ సభ్యులకు అందించారు. వైద్యఖర్చుల కోసం ఎల్‌వోసీ అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు, జెడ్పీటీసీ సంతోష్‌కు బాధిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బెజ్జూర్: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి అన్నారు. మండలంలోని చిన్నసిద్ధాపూర్ గ్రామానికి చెందిన బక్కయ్య భార్య జి.లక్ష్మి నిమ్స్‌లో చికిత్స పొందుతోంది. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.2 లక్షల 50వేల చెక్కును ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు.

డాంబర్ ప్లాంట్‌తో ఇబ్బందులు

ఆసిఫాబాద్‌రూరల్: డాంబర్ ప్లాంట్‌తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రెబ్బెన మండలం రాంపూర్ వద్ద రాజకీయనాయకుల అండదండలతో డాంబర్ ప్లాంట్ నిర్మించడంతో ప్రజలకు కాలుష్యంతో వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

కలెక్టరేట్ ముట్టడి


ధర్నా చేస్తున్న నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు 20 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గురువారం కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. కలెక్టర్ లేకపోవడంతో డీఆర్‌వో రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. వివిధ సంఘాల జిల్లా నాయకులు రినకర్, రాజేందర్, శంకర్, సమ్మయ్య, రాజేందర్, సునీత, సుగుణ, లక్ష్మి, సుశీల, రాజు పాల్గొన్నారు.